

# మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట


## అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**ప్రజావాణికి 63 ఫిర్యాదులు**

**వినతులు స్వీకరించిన కలెక్టర్ విజయేంద్ర బోయి**



ప్రజా ఫిర్యాదులు తీసుకుంటున్న కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా అధికారులు

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్‌లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులకు సూచించారు. ప్రజా సమస్య ల సత్వర పరిష్కా రం కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమా వేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 63 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### వనపర్తిలో...

**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థ లు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం తో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వార ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సి న బాధ్యత అధికారులపై ఉందన్నారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 32 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

### గద్వాలలో..

**గద్వాల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని జిల్లాకలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయములోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 28 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణతో కలిసి కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ కు వినతి పత్రం ఇస్తున్న ఫోరం కన్వీనర్

### నారాయణపేటలో..

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ పెండింగ్‌లో ఉన్న అర్జీలను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం నిర్వ హించి న ప్రజావాణి కార్యక్రమానికి 18 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్ బెంషాలం, ఆర్‌డిఓ రాంచందర్, ఎఓ జయసుధ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

### నాగర్‌కర్నూల్‌లో..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, వారి సమస్యలను పరిశీలించి, పరిష్కార మార్గాలను వేగవంతం చేయాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయంతో కలిసి ప్రజావాణికి ప్రజల నుంచి వచ్చిన 40 దరఖాస్తులు, వినతులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తూ, వారి సమస్యలను పరిశీలించి, పరిష్కార మార్గాలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలు తీరుతాయని ఎంతో నమ్మకంతో దూర ప్రాంతాల నుంచి వస్తారని దీనిని దృష్టిలో పెట్టుకొని సంబంధిత శాఖల జిల్లా అధికారులు వీలైనంత వరకు సమస్యలకు సంబంధించిన పరిష్కారాలు అప్పటికప్పుడు పరిష్కరించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు తమ లాగిన్‌లో పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తిటౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :**119 ఏళ్ళ వయసున్న పిల్లల్లో అనారోగ్యానికి, రక్తహీనతకు కారణమయ్యే నులిపురుగుల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఫిబ్రవరి 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని, 1నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరికీ ఆల్బెండజోల్ మాత్రలు తినిపించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని - మిగతా2లో..



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ

- కేంద్ర బడ్జెట్ బడా కార్పొరేట్ల కోసమే
- మాటలు గొప్ప చేతలు దిబ్బ
- బిజెపి ప్రభుత్వ తీరు తెలంగాణ ప్రజలకు వ్యతిరేకం
- బిజెపి ఎంపీలు తెలంగాణకు జరిగిన అన్యాయంపై నిలదీయాలి
- తెలంగాణ ప్రజలే మిమ్మల్ని నిలదీస్తారు
- నిరసన దీక్షలో మంత్రి జూపల్లి కృష్ణారావు ధ్వజం



నిరసన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 03 ప్రభాత వార్త:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాసే విధంగా ఉందని రాష్ట్ర సాంస్క ృతిక, పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ నిరసన తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాను ఉద్దేశించి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాలు ప్రజలంతా కలిస్తేనే సమాఖ్య దేశంగా చెప్పుకోవడం జరుగుతుందని, ఆ స్ఫూర్తిని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాల రాసిందని ఆరోపించారు. తెలంగాణరాష్ట్రం నుంచి ప్రతి ఏడాది కేంద్ర ప్రభుత్వం వివిధ రూపాలలో పన్నులను వసూలు చేస్తూ 3లక్షల కోట్లను తీసుకుంటుందన్నారు. కానీ బడ్జెట్‌లో మాత్రం తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయంచేశారని దుయ్యబట్టారు. ఒక్క రూపాయి కూడా తెలంగాణకు కేటాయించక పోవడం దురదృష్టకరమన్నారు. బీజేపీ ఎంపీలు కేంద్రాన్ని నిలదీయాలని, బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని తెలంగాణ బీజేపీ ఎంపీలు నిలదీసి నిధులు సాధించాలని జూపల్లికృష్ణారావు అన్నారు. తెలంగాణ నుంచి 8మంది ఎంపీలను ప్రజలు గెలిపిస్తే వారికి మొండిచేయ్యి చూపడం తగదన్నారు. మీరు కేం ద్రం నుంచి నిధులు తెస్తారా లేకుంటే ప్రజలే మీ తీరును నిలదీస్తారని జూపల్లి అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే మిమ్మల్ని నిలదీస్తారని అన్నారు. బీజేపీ తీరు దేశంలోని ఒక్కో రాష్ట్రంలో ఒక విధంగా ఉందని జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. బీహార్‌కు ఒక న్యాయం, తెలంగాణకు ఒక న్యాయమా అంటూ ప్రశ్నించారు. పక్కనున్న ఆంధ్రప్రదేశ్‌కు నిధులు కేటాయించి మరో తెలుగు రాష్ట్రమైన తెలంగాణకు అన్యాయం చేయడం తగదన్నారు. ఆంధ్రకు ఏ విధంగా నిధులు కేటాయించారో దామాషా పద్ధతి ప్రకారం తెలంగాణకు కూడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రకు నిధులు కేటాయిస్తే తమకు అభ్యంతరం లేదని అ నాదిగా ఉమ్మడి ఆంధ్రాలో దోపిడీకి గురైన తెలం గాణ ప్రాంతానికి నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికా రంలో ఉండడం వల్లే బడ్జెట్‌లో అన్యాయం చేశారని జూపల్లి ఆరోపించారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన 2025-26బడ్జెట్ కార్పొ రేట్ సంస్థల ప్రయోజనాలను కాపాడే విధంగా ఉందన్నారు. తెలంగాణలోని సాగునీటి రంగంతో పాటు విద్యావైద్యం ఇతర రంగాలలో కేంద్ర ప్రభుత్వం సవతితల్లి ప్రేమను చూపుతూ 100 శాతం వివక్షకు పాల్పడుతుందని విమర్శించారు.

**బీఆర్ఎస్ తీరు బాధాకరం**

తెలంగాణకు బడ్జెట్లో అన్యాయం జరిగిన బీఆర్ఎస్ నోరు మెదపడం లేదని జూపల్లి కృష్ణారావు విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒకటేనని ఆయన విమర్శించారు. 16మంది సీఎంలు 65వేల కోట్లు అప్పుచేస్తే పదేళ్ల కాలంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి 8లక్షల కోట్ల అప్పుచేశారని జూపల్లి విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్‌ది లోపాయి కారి ఒప్పందమని ఆయన విమర్శిం చారు. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించక పోతే ప్రజల నుంచి మీకు తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ గురించి మాట్లాడని బీజేపీ ఎంపీలు ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రం బడ్జెట్లో నిధులు కేటాయించకుండా తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచు కుళ్ళ రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రం తెలంగాణకు అన్యాయం చేస్తున్న బీజేపీ ఎంపీలు కానీ ఆ పార్టీ నాయకులు కానీ నోరు మేదపకపోవడం తెలంగాణ ప్రజలను అన్యాయం చేయడమేనని విమర్శించారు. ప్రధాని మోడీ ఇది పేద ప్రజల బడ్జెట్ అని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి కూడా తెలంగాణకు నిధులు తీసుకురాలేకపోయారని వారి చేతకానితనానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. నిరసన కార్యక్రమం సందర్భంగా రోడ్డుపై బైఠాయించడంతో ఇరువైపులా పెద్ద సంఖ్యలో వాహనాలు బారులు తీరి నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు హబీబ్ ఉర్ రెహమాన్, మాజీ ఎంపీపీ కోటయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లభ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ నిజాం, రాజు లతోపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ధర్నా కార్యక్రమానికి తరలివస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు, నాయకులు

# మాట తప్పిన ప్రధాని మోడీ

- ఎండీఏ పాలిత రాష్ట్రాలకు నిధులు
- కేంద్రానిది సవతి తల్లి ప్రేమ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- మహబూబ్‌నగర్‌లో కేంద్ర బడ్జెట్ పై నిరసన
- పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల పైన సవతి తల్లి ప్రేమ చూపించారని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో టిపిసిసిఅధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ ఆదేశానుసారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సహచర దేవరకద్ర ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.మధుసూదన్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీహార్ రాష్ట్రానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎన్డీఏ పాలిత రాష్ట్రాల మీదనే ప్రేమ కురిపించిందనే విషయం చాలా స్పష్టంగా అర్థం అవుతుందని అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్ , కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలను పూర్తిగా విస్మరించి, వివక్షపూరితమైన ధోరణితో నిర్మల సీతారామన్ వ్యవహరించారని అందుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గతంలో తాను బిజెపి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, అప్పుడు పార్లమెంటులో ఫ్లోర్ లీడర్‌గా ఉన్న సుష్మా స్వరాజ్‌తో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో మీటింగ్ ఏర్పాటు చేశామని ఆ సందర్భంగా కేంద్రంలో అధికారంలోకి వస్తే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇస్తామని ఆమె ఎన్నికల ముందు చెప్పారని, అలాగే నరేంద్ర మోడీ ఎంవిఎస్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో జరిగిన సభలో నిధులు ఇస్తామని పాలమూరు గడ్డమీద మాట ఇచ్చారని, ఈరోజుకు దాదాపు 11 సంవత్సరాలు గడుస్తున్నా సాక్షాత్తు ప్రధానమంత్రి కూడా ఇచ్చిన మాటను తప్పారని ఆయన తెలిపారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వరకు 12 వరుసలతో గ్రీన్ ఫీల్డ్ లైన్ గా మారుస్తామని చెప్పి అందుకు కూడా నిధులు కేటాయించలేదని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎన్నో ప్రాజెక్టులు అడుగుతున్నారని, వాటిని ఏవి పట్టించుకోకుండా, పరిగణనలోకి తీసుకోకుండా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యవహరించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి మంత్రులు ప్రత్యేకంగా ఆయా శాఖలలో తెలంగాణకు న్యాయబద్ధంగా రావాల్సి న వాటా గురించి నిధుల గురించి ఎన్నోసార్లు దరఖాస్తు చేసుకున్నారని, వినతిపత్రం ఇచ్చుకున్నారు కానీ బిజెపి ప్రభుత్వం ఆంధ్ర ప్రాంతం పైన ఉన్న ప్రేమ ఈ రోజు తెలంగాణ పట్ల చూపించట్లేదని విమర్శించారు. మన నిరసన సెగలు డిల్లీ లోని ప్రధానమంత్రి, హోంమంత్రి, ఆర్థిక మంత్రికి తెలియాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ , టి పిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్ చంద్రకుమార్‌గౌడ్, ఎన్‌పి వెంకటేష్, జిల్లా కాంగ్రెస్‌పార్టీ మహిళా అధ్యక్షురాలు వసంత, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ సిజె బెనహర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, జిల్లా గ్రంథాలయ సంస్థ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ పెద్దవిజయ్ కుమార్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, ఐఎన్టీయుసి రాములు యాదవ్, జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు, నాయకులు చలువగాలి రాఘవేందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, జహీర్ , ఫయాజ్, అవేజ్ తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ అమ్మవారి సన్నిధిలో ఎమ్మెల్సీ చల్లా, ఎమ్మెల్యే విజయుడు

**గ్రామాల నుండి కలశాభిషేకంతో ఆలయానికి తరలి వచ్చిన మహిళా భక్తులు**



అమ్మవారికి కలశాన్ని తీసుకుపోతున్న ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి

**ఇటిక్యాల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** అలంపూర్ పట్టణంలో వెలసిన ఐదవ శక్తిపీఠం జోగులాంబ అమ్మ వారి ఆలయంలో వసంతపంచమి సందర్భంగా సోమవారం ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ చల్లావెంకట్రాంరెడ్డి. అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆలయానికి చేరుకోగా వారికి చైర్మన్, ఈవో అర్చకులు ఆలయమర్యాదలతో స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. వసంత పంచమిని పురస్కరించుకొని జోగులాం బ అమ్మవారి ఆలయంలో జరిగిన సహస్ర కలశాభిషేకం, చండీ హో మం, అభిషేకం కార్యక్రమంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పూ జా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా వసంత పంచమి సందర్భంగా అలంపూర్ పట్టణములోని అలాగే వివిధ గ్రామాల నుండి కలశాభిషేకాలతో అమ్మవారికి అభిషేకం చేయడానికి వందలాదిగా మహిళా భక్తులు తరలివచ్చారు. దీంతో అమ్మవారి నామస్మ రణంతో పురవీధులు మారుమోగాయి. జోగులాంబ అమ్మవారి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ జోగులాంబ అమ్మవారి ఆశీస్సు లు అలంపూర్ నియోజకవర్గ ప్రజలకే కాక రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారి ఆశీస్సు లు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, ఈవో పురంధర్ కుమార్, నాయకులు చల్లా అగస్త్య రెడ్డి, వావిలాల రంగారెడ్డి, బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురికి బదిలీలు, ముగ్గురికి పదోన్నతులు

**వివరాలు వెల్లడించిన జోగులాంబ జోన్ డిఐజి ఎల్ఎస్ చౌహాన్**

**మహబూబ్‌నగర్ బ్యూరో ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** ఐదుగురు ఎస్ఐలను బదిలీ చేయగా, ముగ్గురు ఏఎస్ఐలు ఎస్సైగా పదోన్నతి పొందినట్లు జోగు లాంబ జోన్ ఎస్. చౌహాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై పి.శ్రీనివాస రావు, డిసిఆర్‌బి గద్వాల్ నుంచి ఎస్‌హెచ్‌ఓ ఐజ పోలీస్ స్టేషన్‌కు, ఎస్సై ఎం. విజయ భాస్కర్, ఎస్‌హెచ్‌ఓ ఐజ నుండి విఆర్ వనపర్తికి, ఎస్సై కె. తిరూపాజీ, ఎస్‌హెచ్‌ఓ బాలానగర్ నుంచి విఆర్ మహబూబ్‌నగర్‌కు , ఎస్సై ఎ. పర్వతాలు విఆర్ మహబూబ్‌నగర్ నుంచి విఆర్ నాగర్ కర్నూల్‌కు, అదేవిధంగా ఎస్సై డి.లెనిన్ విఆర్ నాగర్‌కర్నూల్ నుంచి ఎస్ హెచ్‌ఓ బాలానగర్‌కు బదిలీపై వెళ్లారు. ఇదిలా ఉండగా ఏఎస్ఐ నుంచి ముగ్గురు ఎస్ఐగా పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన వారిలో లయ క్ అలి నాగర్ కర్నూల్ నుంచి గద్వాలకు, అజం అలి, మహబూబ్‌గర్ నుంచి నాగర్ కర్నూల్‌కు, భువనయ్య, నారాయణపేట నుంచి నాగర్కర్నూల్‌కు పదోన్నతిపై రానున్నారు.

## బ్రహ్మోత్సవాలకు రండి

**ఎమ్మెల్యే యెన్నంకు ఆహ్వాన పత్రికను అందజేసిన మన్యంకొండ ఆలయ చైర్మన్**



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఆలయ చైర్మన్

**మహబూబ్‌నగర్ బ్యూరో ఫిబ్రవరి 3 ప్రభాతవార్త;** పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్యం కొండ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిను ఆహ్వానిస్తూ దేవస్థానం పాలకమండలి చైర్మన్ అలహరి మధుసూదన్, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 7 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయని, 12 వ తేదీన స్వామి వారి రథోత్సవం జరుగుతుందని వారు ఎమ్మెల్యేకు తెలిపారు. అనంతరం మన్యంకొండ ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు, స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మన్యంకొండ ఆలయ పాలకమండలి చైర్మన్ అలహరి మధుసూదన్ చారి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ఆలయ సూపరింటెండెంట్ నిత్యానంద చారి, సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించండి

**అవగాహన సదస్సులో ఎస్సై పిలుపు**



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఆత్మకూరు ఎస్సై నరేందర్

**ఆత్మకూరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజల సహకరించి శాంతి భద్రతలను పరిరక్షించేందుకు తోడ్పాటు అందించాలని ఆత్మకూర్ ఎస్సై నరేందర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం రోజు మండలంలోని తిప్పడం పల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అవగాహన సదస్సులో ఆయన ప్రజలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం మూలంగా గ్రామంలో శాంతిభద్రతలు పరిరక్షించడమే కాకుండా దొంగతనాలను ఆస్తుల రక్షణను చాలా సులువుగా చేయడం కుదురుతుందని తద్వారా ప్రజల పోలీసులకు సహకరించిన వారవుతారని ఆయన అన్నారు. ఎస్సై పిలుపుమేరకు గ్రామంలో 10 సీసీ కెమెరాలు ఏర్పాటుకు అవసరమయ్యే నిధులను త్వరలోనే సమకూర్చి అందజేయునున్నట్లుగా గ్రామ పెద్దలు హరినాథ్, విష్ణువర్ధన్ రెడ్డి, అశోక్, రాజా ,తదితరులు ఎస్ఐకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకుర్ నరేంద్ర తో పాటుగా పోలీస్ సిబ్బంది పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి ఉచితంగా షుగర్ పరీక్షలు



మున్సిపల్ కమిషనర్,సిబ్బందికి మధుమల టెస్టుల నిర్వహణ

**పెబ్బేరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో 30 సంవత్సరముల పైబడిన వారందరికీ మధుమేహ (షుగర్) పరీక్షలు నిర్వహించాలని వనపర్తి జిల్లాకలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాలతో సోమవారం రోజు ఉచిత మధుమేహ షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమం ఫిబ్రవరి 3 నుండి ఫిబ్రవరి 28వ తారీకు వరకు ఉంటుందని మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవలిక, డాక్టర్ లలితా కావ్య తెలియజేశారు. పెబ్బేరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్‌సిబ్బందికి,మున్సిపల్ కార్మికులకు ఉచిత మధుమేహ పరీక్షలు నిర్వహించడం జరిగింది.మండల,మున్సిపాలిటీ ప్రజలందరూ మా వైద్యసిబ్బంది ఇంటింటికి తిరిగి ఉచిత మధుమేహ షుగర్ పరీక్షలుకు మీరందరూ సహకరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, మేనేజర్ గణేష్‌బాబు, హెల్త్ సూపర్వైజర్స్ పార్వతమ్మ, లీలమ్మ, స్వరూప,హెల్త్ అసిస్టెంట్‌లు రాజశేఖర్, తిరుపతయ్య, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## కర్ని శ్రీ గుంటి రంగస్వామి బ్రహ్మోత్సవాలు



ప్రభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**మక్తల్,ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని కర్నిలో వెలసిన శ్రీ గుంటి రంగస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సోమవారం ఉదయం గ్రామంలోని ప్రధాన వీధుల గుండా స్వామి వారి ప్రధాన ఆలయం వరకు పల్లకి సేవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేకపూజలు నిర్వహించి,సాయంత్రం 6 గం.లకు ప్రభోత్సవం కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టమైన రథోత్సవం మంగళవారం సాయంత్రం 6గంటలకు, కళ్యాణోత్సవం ఉదయం 10 గంటలకు జరగనుంది. అలాగే బుధవారం సాయంత్రం 6గంటలకు పాల ఉట్లఉత్సవం నిర్వహించనున్నారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం ఉదయం 10గంటలకు ఆలయ ఆవరణలో ఎద్దుల బండి గిర్క పోటీలను నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలకు భక్తులు వేలాదిగా తరలిరానున్న అంశాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని ఏర్పాట్లను చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## తెలంగాణపై చిన్నచూపు చూస్తున్న బిజెపి ప్రభుత్వం

**పెబ్బేర్ కాంగ్రెస్ నాయకుల ధర్నా, దిష్టిబొమ్మ దహనం**



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి ఆదేశాలతో పెబ్బేర్‌లో కేంద్ర బడ్జెట్లో తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతోందని కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో నిరసన వ్యక్తం చేస్తూ బిజెపి ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తమ ప్రాజెక్టులకు ఎందుకు నిధులు ఇవ్వరాదని వివక్ష లేకుండా తమ రాష్ట్రానికి రావాల్సిన నిధులు కేటాయించాలన్నారు. కేంద్ర బడ్జెట్లో మొదటి నుండి ప్రధాని తెలంగాణ పట్ల వ్యతిరేకత చూపిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు విజయవాడ రెడ్డి, నాయకులు గంధం రాజశేఖర్, భాను ప్రకాష్ రెడ్డి, దయాకర్ రెడ్డి, అక్కమ్మ, యుగంధర్ రెడ్డి, మోతే రాములు, అయ్యవారిపల్లి వేణు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్, టిఎంఆర్ శివ, వివిధ గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఉన్నత శిఖరాలు చేరుకోవాలి : జిల్లెల చిన్నారెడ్డి



చిన్నారెడ్డిని సన్మానం చేస్తున్న దృశ్యం

**పెబ్బేరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొట్టు శ్రీను కుమారులు నూతనంగా ఆపోలో ఫార్మసి మెడికల్ షాప్ ను సోమవారం డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ జిల్లేల ఆదిత్య పాల్గొని వారికి హార్థిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, యుత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రదాన కార్యదర్శి రణదీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోమలపల్లి కృపాకర్ రెడ్డి, ఎం.డి ముస్తాక్, మహేశ్వర్ రెడ్డి, టీచర్ జి నరసింహ్మా గౌడ్, సంపత్ ఎల్లయ్య, పాతపల్లి చంద్రశేఖర్, పి అనిల్, నరేష్ బాను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివ స్వాముల మహా పడిపూజ



మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న శివ సాములు, గురుస్వాములు

**కోయిలకొండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మండల పరిధిలోని వింజమూర్ గ్రామంలో సోమవారం జ్యోతిర్లింగాల ద్వాదశి శివ స్వాముల మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శివ స్వాముల గురు స్వామి కానాయపల్లి శివకుమార్ హాజరై మహా పడిపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా స్వామివారిని ప్రత్యేక అలంకరణలో తీర్చిదిద్ది స్వామివారికి నైవేద్యం, అభిషేకము నిర్వహించి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు గావించారు. శివ స్వాముల మహా పడిపూజ కార్యక్రమానికి మండలం నుంచి శివ స్వాములు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారి పూజలో పాల్గొన్నారు. శివ స్వాముల ఆటపాట,భజన సంకీర్తనలతో వింజమూరు గ్రామమంతా శివనామ స్మరణతో హోరెత్తిపోయింది. శివ స్వాముల మహా పడిపూజ కార్యక్ర మాన్ని తిలకించేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. మహా పడిపూజ కార్యక్రమం బాల కిష్టప్ప, మణెమ్మ దంపతుల కుమారుడైన శ్రీనివాసులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వచ్చి వెళ్లిన శివస్వాములు అందరికీ,గ్రామస్తులకు నిర్వాహకులు పెద్దఎత్తున అన్నదానం నిర్వ హించారు.ఈకార్యక్రమంలో గురుస్వాములు వినయ్, హోటల్ యాదయ్య, నర్వ రమేష్, నాగరాజు, కృష్ణ ప్రభ, పి రాజు హర్షవర్ధన్ , పారుపల్లి రవి కుమార్, దమాయపల్లి సత్యం, బి యాదగిరి, ఎం రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంపై బిజెపికి చిత్తశుద్ధి లేదు

**జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి సరితమ్మ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు**



అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**గద్వాల టౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** బిజెపి కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ రాష్ట్రం పట్ల కక్ష పూరితంగా వ్యవహరించిందని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ అన్నారు. టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణపై వివక్ష చూపారని ఈ వైకరికి నిరసనగా అంబేద్కర్ విగ్రహం సాక్షిగా అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సరితమ్మ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ఆలోచన చేయడం లేదని, తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిందన్నారు. బీహార్, ఆంధ్ర రాష్ట్రాలను తప్పా ఏ రాష్ట్రాన్ని పట్టించుకోలేదన్నారు ఆరోపించారు. ఇది కుర్చీ కాపాడుకోవడం కోసం పెట్టిన బడ్జెట్ లాగా ఉందన్నారు. ఏపీలో పోలవరం నిర్మాణానికి వేల కోట్లు ఇస్తామంటున్న కేంద్రప్రభుత్వం, తమ ప్రాజెక్టులకు ఎందుకు నిధులు ఇవ్వరని ప్రశ్నించారు. కేంద్రంతో ఫ్రెండ్లీ గా ఉండటం తమ చేతగాని తనం కాదన్నారు. వివక్ష లేకుండా తమ రాష్ట్రానికి రావల్సిన నిధులు కేటాయించాలన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ అనే పదాన్ని నిషేధించినట్లు కనిపిస్తోందని, మొదటి నుండే ప్రధాని తెలంగాణ పట్ల వ్యతిరేకత చూపిస్తున్నారని ఆరోపించారు. ఆంధ్రాకు మాత్రం అన్ని విధాలుగా నిధులు ఇచ్చారని, అయితే దానికి తాము ఎలాంటి విమర్శలు చేయడంలేదని, అదే సందర్భంగా పునర్విభజన చట్టంలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని మాత్రం అన్యాయం చేస్తున్నారని, ప్రవేశ పెట్టిన బడ్జెట్ ను చూస్తుంటే మద్దతు ఇచ్చే పార్టీలతో లాలూచీ పడిన బడ్జెట్ లా వుందని ఆమె విమర్శించారు. తెలంగాణ ప్రజలు బిజెపికి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీ లను గెలిపిస్తే, రాష్ట్రానికి కేంద్రం గాడిద గుడ్డు ఇచ్చిందని ఎద్దేవ చేశారు. రాష్ట్రం నుంచి కేంద్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు తెలంగాణ అభివృద్ధి పట్టదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలపై, రాష్ట్రం అభివృద్ధిపై ఇక్కడవున్న కేంద్ర మంత్రులకు ఏ మాత్రం ప్రేమ, సంకల్పం వుంటే వారు వెంటనే తమ పదవులకు రాజీనామా చేయాలని సరితమ్మ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, ఆయా స్థాయిల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల మహిళా, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## పార్టీ కార్యకర్తలపై కేసులు పెడితే భయపడం :మాజీ ఎమ్మెల్యే



పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

**ధన్వాడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏం సింగారంగా ఉందని, కాంగ్రెస్‌ను ఎప్పుడు సాగనంపుదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి అన్నారు. సోనువారం ధన్వాడలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయంగా మాట్లాడుతూ ధన్వాడ చెరువు మట్టి అమ్ముకున్న నాయకులు చెరువుకు నీళ్లు తీసుకురావడం చేతకాదన్నారు. ధన్వాడ చెరువుకు నీళ్లు తెస్తే అది రాజేందర్ రెడ్డి చేస్తాడన్నారు కోడంగల్ ఎత్తిపోతల పథకం ద్వార ధన్వాడ మండలంకు ఒక్క చుక్కా నీళ్లు రావన్నారు. పాలమూర్, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అయితే ధన్వాడ చెరువుకు నీళ్లు వస్తాయన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏం వచ్చినాయ్ రుణమాఫీ పూర్తిగా కాలేదు ఒక్క మా గ్రామంలో ఇంకా రుణమాఫీ కాని రైతులు 190 మంది ఉన్నారన్నారు. అది కూడ రెండు లక్షలకు తక్కువ ఉన్న రైతులకే రుణమాఫీ కాలేదన్నాడు. వడ్ల బోనస్ ఎక్కడుందని రాజేందర్‌రెడ్డి ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలనుకున్న ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌ను కోడంగల్‌కు తరలించుకుపోయరన్నారు. ధన్వాడలో బస్టాండ్ అసంపూర్తిగానే మిగిలిపోయిందన్నారు. ధన్వాడలో బిఆర్ఎస్ కార్యకర్తలపై ఈగ వాలినా వదిలే ప్రసక్తి ఉండదని కార్యకర్తలే తనకు బలమని అన్నారు. కార్యకర్తలపై అనవసరంగా కేసులు పెడితే భయపడే ప్రసక్తి లేదంటూ ఎస్ఆర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆయన కార్యకర్తల బాగోగులు అడుగుతూ బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని అక్రమ కేసులకు భయపడేది లేదని కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా సహించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో ధన్వాడ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు యం.వెంకట్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు డీ.మల్లేష్ గౌడ్,గున్ముక్ల మాజీ ఎంపీటీసీ డీ.సుధీర్ కుమార్ రావు, బీసీ సెల్ అధ్యక్షులు వడ్లశాంతి కుమార్,మాజీ మార్కెట్ డైరెక్టర్ కే.శివరెడ్డి, మైనార్టీ నాయకులు నాసర్,సీనియర్ నాయకులు జట్ల సత్యనారాయణ గౌడ్,టీ.శ్రీనివాసులు గౌడ్, ఫారెస్ట్ శ్రీనివాసులు, యువజన నాయకులు ఇర్ఫాన్, వీరేష్ గౌడ్, వంశీ గౌడ్,వసీమ్,క్రృష్ణదాసు, వెంకటేష్, నవీన్, వరస్వామి,ఆరిఫ్,సమీర్,సమీ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్‌లో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం



మోడీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

**ఆత్మకూరు ఫిబ్రవరి 03 ప్రభాతవార్త :** కేంద్ర వార్షిక బడ్జెట్లో తెలంగాణకు తీరని అన్యాయం చేశారంటూ పిసిసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం రోజు మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మల దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశమంటే బీహార్ కాదోయ్ దేశమంటే భారతదేశం అంటూ నినాదాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదా లు చేశారు. తెలంగాణ ప్రాంతం నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి ప్రాతినిత్య వహిస్తున్నప్పటికీ తెలంగాణ ప్రాంతానికి కేంద్ర బడ్జెట్లో తీరని అన్యాయం జరగడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తూ కేంద్ర మంత్రులు తక్షణమే రాజీనామా చేయాలని వారి విజ్ఞప్తి చేశారు. అంతకుముందుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ చౌరస్తా వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మఖ్తల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు తులసిరాజు, ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రహమతుల్లా ,మున్సిపల్ టౌన్ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు గణేష్ ,దామోదర్ ,నాగేష్ ,వెంకటన్న తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం ప్రారంభం



చారిటబుల్ ట్రస్ట్‌ను ప్రారంభిస్తున్న జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** వనపర్తి పట్టణ కేంద్రం లో గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి సోమ వారం గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ సీఈఓ దుర్గాప్రసాద్ ఆహ్వా నం మేరకు ట్రస్ట్ కార్యాలయం ప్రారంభోత్సవానికి వచ్చారు. ఈ సం దర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పది తెల్ల రేషన్ కార్డు ఉన్న కుటుంబాలను ఒక యూనిట్‌గా తయారుచేసి వారిని వివి ధ సంస్థల ద్వారా ఆహార ,ఆరోగ్య, ఆర్థిక ,ఉద్యోగ, విద్య ,వ్యవసా య, భద్రతను కల్పిస్తూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి వారియొ క్క అభివృద్ధికి కృషి చేయుచుటకు గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని అన్నారు. ఒక్కొక్క యూనిట్ కు డిఆర్డిఏ ద్వారా శిక్షణ ఇస్తూ వ్యాపారస్తులుగా తయారు చేయుటకు ట్రస్ట్ పనిచేస్తుందని తెలిపారు. గమా గ్రూప్ ఆఫ్ కంపెనీ భవిష్యత్తులో మార్కెట్ రంగం, వైద్యరంగం, తయారీదారి నందు కమ్యూనికేషన్ నందు స్థిరపడే విధంగా పనిచేస్తుందని వివరించారు. సామాన్యులను వ్యాపారస్తులుగా మార్చేందుకు గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని, గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో గామ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం

**సిసి రోడ్డు, డ్రైనేజీ పనులు ప్రారంభించిన నాయకులు**



డ్రైనేజీ పనులు ప్రారంభించిన దృశ్యం

**నవాబుపేట ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే క్రమంలో రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని సిసిరోడ్డు పనులు ప్రారంభించిన సందర్భంగా మండల నాయకులు తెలిపారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ నిధులతో నిన్న శనివారం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయ సమీప కాలనీలో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులను మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం కాలనీలో సీసీ రోడ్డు పనులు మండల నాయకులు పాల్గొని సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం జరిగింది. ఎన్ఆర్ఈజీఎస్ స్పెషల్ డెవలప్మెంట్ నిధులు దాదాపు ఏడు లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం మరమ్మతుల కోసం ఎన్ఆర్ఈజీఎస్ ఎస్డిఎఫ్ అభివృద్ధి పనుల కోసం కేటాయించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాల అభివృద్ధి సకాలంలో జరుగుతుందని రోడ్లు గాని గ్రామాల సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ పనులతో పాటు సకాలంలో అన్ని పనులు జరుగుతున్నాయని ఈ సందర్భంగా మండల నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు తిరుపతయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివకుమార్,యువజన అధ్యక్షులు నీలకంఠం, ధ్యావని అనంద్, బంక ఆంజనేయులు, సత్యం,ఎరుకల రాము, కొల్లి నర్సింలు, కమ్మరి కేశవులు, బంక వెంకటయ్య, ముష్టి శ్రీను, పుట్టి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు సూచించారు. అవసరమైన మాత్రలు అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలకు అందించే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 10న ఏదైనా కారణం చేత మాత్రలు వేసుకోకుండా మిగిలిపోతే అలాంటి వారిని ఫిబ్రవరి 11నుంచి 17వరకు గుర్తించి మాత్రలు తినిపించాల్సి ఉంటుందన్నారు. ఈ టాబ్లెట్ వేసుకోవడంలో ఏ ఒక్క విద్యార్థి దూరం కాకూడదని చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం టాబ్లెట్లు అందించాలన్నారు. 1నుంచి 2 ఏళ్ల వయస్సు లోపు చిన్నారులకు ఆల్బెండజోల్ సగం మాత్ర, 23 సంవత్సరం పిల్లలకు ఎంజీ ఒక మాత్ర చూర్ణం చేసి అంగన్వాడీ కేంద్రాల్లో తినిపించాలన్నారు. 4 నుండి 19 ఏళ్ల వయస్సు గల వారికి పాఠశాలలు, కళాశాలలో, హాస్టల్, గురుకుల, కే.జి.బి.వి ల్లో ఒక మాత్ర 400 ఎంజీ మందును దగ్గరుండి తినిపించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో అంగన్వాడీ టీచర్లు, పాఠశాల, కళాశాల స్థాయిలో సంబంధిత ఉపాధ్యాయులు, విద్యార్థులందరికీ మాత్రలు తినిపించే విధంగా బాధ్యతలు తీసుకొని కార్యక్రమం విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. చిన్న పిల్లలు మట్టిలో ఆడడం, ఆ తర్వాత నేరుగా తినడం వల్ల శరీరంలో నులిపురుగులు తయారవుతాయని వివరించారు. ఈ పురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత, అనిమియా ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల పిల్లలు భుజించిన ఆహారం ఒంటికి పట్టకపోవడం, సరైన ఎదుగుదల ఉండకపోవడం, తరచూ అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ సుబ్రహ్మణ్యం, జడ్పీ సీఈఓ యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సాయినాథ్ రెడ్డి, పరిమళ, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**ఆత్మకూరు ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని పలు దేవాలయాలలో సోమవారం రోజు వసంత పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రధానంగా పట్టణంలో నూతనంగా నిర్మించినటువంటి హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా అక్షరాభ్యాసం నిర్వహించేందుకు పలువురు భక్తుల పోటీపడ్డారు. వసంత పంచమి వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని ప్రధాన దేవాలయాలలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి గుడి నిర్వాకులు మొగిలి, శ్రీధర్ గౌడ్ ,గాడి లక్ష్మినారాయణ తదితరులతో పాటుగా పలువురు విద్యార్థిని విద్యార్థులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కరాటేలో గోల్డ్ మెడల్స్

**కొత్తకోట ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** కరీంనగర్ జిల్లాలో 3 వ తెలంగాణ స్టేట్ పోలీస్ స్పోర్ట్స్ 38వ ఈవెంట్స్‌లలో త్వైకాండో పోటీలో కొత్తకోట చెందిన త్వైకాండో విద్యార్థులు ప్రతిభచాటారు. కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామానికి చెందిన పోలీస్ డిపార్ట్మెంట్లో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్స్‌కు త్వైకాండో పోటీలో అండర్ 58 క్యాటగిరి ఎం యాదగిరి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అలాగే కొత్తకోటకు చెందిన కురుమూర్తి అండర్ 68 కేటగిరి పోటిల్లో సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది. వీరిని కొత్తకోట ఎస్సై ఆనంద్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోయోజ్, కోచ్ పరశురాములు ,శివశంకర్ ,రవి మాస్టర్ సీనియర్ మాస్టర్లు పెంటన్న,నరేందర్‌సాగర్,సంతోష్,నరేష్‌నాయుడు, రమేష్ రెడ్డి, మాధవ్ నాయుడు, శివయ్య తదితరులు అభినందించారు.

## కందుల మద్దతు ధర క్వింటాకు రూ.7550

**కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభంలో పిఎసిఎస్ చైర్మన్ సుదర్శన్ గౌడ్**

**జడ్చర్ల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:**గంగాపూర్ వ్యవసాయ మార్కెట్లో సింగిల్ విండో జడ్చర్లశాఖ తరపున కందుల కొనుగోలు కేంద్రాన్ని సిఎసిఎస్ ఛైర్మన్ సుదర్శన్‌గౌడ్ ప్రారంభించారు. క్వింటాలుకు రూ.7550 మద్దతు ధర ప్రభుత్వం నిర్ణయించిందని ఛైర్మన్ తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సిపల్‌ఛైర్‌పర్సన్ కోనేటి పుష్పలత,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, కోడుగల్ యాదయ్య, ఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, కౌన్సిలర్ జ్యోతి, నర్సిములు, అల్వాల్‌రెడ్డి,నాగిరెడ్డి నారాయణ రెడ్డి,శంకర్‌నాయక్,ఇమ్ము,కృష్ణారెడ్డి,గిరి యాదవ్, పరమటయ్య, విజయ్,పద్మ పాల్గొన్నారు.

## త్వైక్వాండోలో ప్రతిభ చాటిన గద్వాల జిల్లా క్రీడా కారుడు


**గద్వాల టౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** జనవరి నెలలో 27, 28, 29, 30 వ తేదీలలో హైదరాబాద్‌లో జరిగిన 40 వ జాతీయస్థాయి సీనియర్ త్వైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో జోగులాంబ గద్వాల్ జిల్లా గద్వాల్ పట్టణం ఎర్ర మట్టి వీధికి చెందిన రాజ్ కుమార్ గోల్డ్ మెడల్ సాధించారు. ఈ జాతీయ స్థాయి పోటీలలో 24 రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన రాజ్ కుమార్‌ను తెలంగాణ స్టేట్ త్వైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మాస్టర్ శ్రీహరి తెలంగాణ స్టేట్ త్వైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ మూట శ్రీనివాస్ అభినందించారు. రాజ్ కుమార్ తండ్రి ఎర్రమట్టి వీధి బోయ పాలెం నర్సింలు (రియల్ ఎస్టేట్ వ్యాపారి), ఎర్ర మట్టి వీధి ప్రజలు తదితరులు రాజు గోల్డ్ మెడల్ సాధించినందుకు అభినందించారు.

## ఘనంగా లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

**బాలానగర్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** జడ్చర్ల పట్టణంలోని ప్రేమ్ రంగా గార్డెన్‌లో బాలానగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి పలువురికి పంచారు. సుమారు 150 మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి, గోపాల్ రెడ్డి, గణేష్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాద భరితంగా తయారైన రోడ్డు మధ్యలో రంధ్రం

**ధన్వాడ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** ధన్వాడ మండలం కంసాన్‌పల్లి నుంచి ఎంనోనీపల్లికి వెళ్లే రహదారిలో పెద్ద రంధ్రం ఏర్పడటంతో ప్రమాద భరితంగా తయారైంది. గత కొన్ని నెలల నుంచి ఈరోడ్డుపై రంధ్రం ఏర్పడ్డఎవ్వరు పట్టించుకోకపోవడం లేదు. ఈ రోడ్డు గుండానే గున్ముక్ల, ఎంనోనిపల్లి, మంత్రోనిపల్లి, మక్తల్ మండలంకు వెళ్తారు. రోడ్డు మధ్యలోనే ఉండటం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న పట్టించుకునే వారు కరువయ్యారు రాత్రి సమయంలో అయితే మరీ డేంజర్‌గా ఉంటుంది. ఈ రంధ్రం వల్ల పలుమార్లు ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారు కింద పడిన సంఘటనలు ఉన్నాయి. బీటీ రోడ్డు కింద కాల్వ ఉంది.ఆకాల్వ దెబ్బతిని రంధ్రం ఏర్పడింది. మరమ్మత్తులు చేయాల్సిన వారు పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు. రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. రోడ్డు మధ్యలోనే రంధ్రం ఏర్పాడటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు.



రోడ్డు మధ్యలో రంధ్రం పడి ప్రమాదకరంగా మారిన దృశ్యం

## రెవెన్యూ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

● అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్

**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు, ఇతర సమస్యల పరిష్కారానికి సోమ, గురువారాల్లో రెవెన్యూ మేళా నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ మేళా ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. మున్సిపాలిటీల పరిధిలో ఆస్తిపన్ను, నీటిపన్ను చెల్లింపులు, ఇతర సమస్యలకు పరిష్కారం పొందవచ్చుని చెప్పారు. ఈ మేళా ద్వారా ప్రజలు ఎవరైనా రివిజన్ పిటిషన్స్ ఉంటే కూడా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. సోమ గురువారాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు మున్సిపాలిటీ కార్యాలయాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇందుకోసం మున్సిపల్ కమిషనర్లు సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రాపర్టీ పేరు మార్పు గాని, మ్యూటేషన్ సేవలు గాని, ఇంటి నంబర్ కేటాయింపు లేదా మార్పు వంటి మొదలైన సేవలు పొందవచ్చుని విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**వెల్దండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** మండలంలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన భూత్కూరి తుకారం ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ మృతుడి కుటుంబానికి రూ.3 వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందించారు, కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.అదేవిధంగా సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్ బాధిత కుటుంబానికి రూ.5వేలు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య, చంద్రశేఖర్, రమేష్, బాబురావు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాల్ లక్ష్మయ్య, తిరుపతయ్య, గణేష్, శ్రీశైలం, కృష్ణయ్యతో పాటు తదితరులున్నారు.

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు పోస్టర్ల విడుదల

**ఇటిక్యాల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్ష డప్పులు. వేల గొంతులు కార్యక్రమ వాల్ పోస్టర్ ను సోమవారం ఎర్రవల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ. మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్లు ఏబిసిడి వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు లక్ష డబ్బులు వేయి గొంతుల కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని ఈ కార్యక్రమానికి మాదిగ మాదిగ ఉపకులాలు మాదిగ, మాదిగ ఉపకులాల్లో ప్రజాప్రతినిధులు. ప్రతి మాదిగ సోదర సోదరీమణులు తప్పకుండా హాజరు కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా డప్పు కళాకారులు జిల్లాలోని అన్ని మండలాల అన్ని గ్రామాలలోని ఎస్సీ మాదిగ 58 ఉపకులాల ప్రతి మాదిగ సామజిక వర్గానికి చెందినవారు భుజాన డప్పును వేసుకొని మాదిగల సాంస్కృతిక చిహ్నంగా ఉన్నటువంటి డప్పును ప్రతి ఒక్కరూ విధిగా తీసుకొని హైదరాబాద్‌కు రావాలని ప్రపంచంలోనే అతిపెద్ద భారీ సాంస్కృతిక మహా ప్రదర్శన లక్షల డప్పులతో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ నగరంలో మాదిగల ఆవేదనను ప్రపంచానికి చాటి చెబుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు రాములు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ప్రభుదాస్ మాదిగ, యోహాను మాదిగ, రాముడు మాదిగ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

**ఇటిక్యాల, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** ఎర్రవల్లి మండల కేంద్రం బీచుపల్లి గ్రామపంచాయతీలోని కొండపేట గ్రామంలో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో రూ.5 లక్షలతో సి.సి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులునరసింహులు, గొల్ల నరసింహులు, వెంకటన్న,నాగరాజు, చిన్న ఎల్లారెడ్డి సహదేవుడు, రామాంజనేయులు, శేషన్న, బండలయ్య, వెంకటన్న, లక్ష్మణ్ ,పర్వ తదితర కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్నేహ చికెన్ జలదోపిడీని అడ్డుకోండి

■ జలదోపిడీతో తీవ్రంగా నష్టపోతున్న కుడికాలువ ఆయకట్టు రైతాంగం

■ బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్

**కొత్తకోట ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** కొత్తకోట మండలం కానాయపల్లి శంకరసముద్రం రిజర్వాయర్ నుంచి అక్రమంగా జలదోపిడీ చేస్తున్న స్నేహ చికెన్ పరిశ్రమపై చర్యలు తీసుకుని, కుడి కాలువ ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సోమవారం కొత్తకోటలో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులను విస్మరించి అడ్డాకుల స్నేహ కోళ్ల పరిశ్రమ దొంగతనంగా నీళ్లు తీసుకెళ్తుందని, దీంతో కుడి కాలువ ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వెంటనే జోక్యం చేసుకుని జలదోపిడీని అడ్డుకోవాలని ఎమ్మెల్యేని కోరారు. కుడి కాలువ ఆయకట్టు పరిధిలోని కొత్తకోట పెద్దమందడి అడ్డాకుల కౌకుంట్ల మండలాల చెందిన 18 గ్రామాలలోని 8 వేల ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని, ఆయకట్టుకు నీరు అందించడం కోసం మోటార్లతో నీళ్ల ఎత్తిపోస్తున్న కూడా ఒకే పంట పండించుకుంటున్నారని,ఈ పంటపండించుకోవడానికి రైతులు ప్రతి రోజు శివరాత్రి జాగరణ చేయక తప్పడం లేదన్నారు. రైతులకు కష్టాలు తప్పాలంటే గ్రావెల్‌ద్వారా కుడికాలువకు సాగునీరు అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే స్నేహ కంపెనీ అక్రమాలపై విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకుని, రైతులను ఆదుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు వజగౌని వెంకటన్న గౌడ్, భీమన్న నాయుడు,అంజన్న యాదవ్, బత్తుల జితేందర్ గౌడ్, గుర్రం రాఘవేందర్, దేవర శివ, మ్యాదరి రాజు, చెలిమిల్ల రామన్ గౌడ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిప్యూటీ తహసీల్దార్లను కలసిన డా. ప్రేమ్ కుమార్

**ఇటిక్యాల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** జిల్లాలోని రెవెన్యూ డిపార్టుమెంటులో పదోన్నతి పొందిన డిప్యూటీ తహశీల్దార్ లు ప్రశాంత్ గౌడ్, అజిత్ కుమార్‌లను సోమవారం మర్యాదపూర్వకంగా సామాజిక ఉద్యమకారుడు డా. ప్రేమ్ కుమార్ కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ప్రశాంత్ గౌడ్, అజిత్ కుమార్‌లు నాలుగు రోజుల క్రితం డిప్యూటీ తహ సిల్దార్లుగా పదోన్నతి పొందగా ప్రశాంత్ గౌడ్ జిల్లాసివిల్ సప్లై కార్యాలయంలో డిప్యూటీ తాహ సిల్దారుగా బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా డిప్యూటీ తహశీల్దార్ అజిత్ కుమార్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దారుగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకంక్షలు తెలిపి,శాలువా, పూలబోకేతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ మంచి సేవలు అందించి మరో ఉన్నత స్థాయికి చేరుకోని ప్రజల మన్ననలు పొందాలని. డా. ప్రేమ్ కుమార్ ఆకాంక్షించారు..

## ఈదమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన డిఎస్‌పి

**పాన్‌గల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో వెలసిన ఈదమ్మ తల్లి జాతర ఏర్పాట్లను వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు సోమవారం పరిశీలించారు. మంగళవారం రోజు చేపట్టే షిడే (రథోత్సవం) ఏర్పాటలు కూడా నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతర బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా జాతరకు వచ్చే వాహనాల పార్కింగ్ కు ఎక్కడికక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తులు ప్రశాంతంగా అమ్మవారికి దర్శించుకుని మొక్కులు చెల్లించుకునేలా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టామన్నారు. బందోబస్తులో ఒక సీఐ ఐదు మంది ఎస్సైలు 70 మంది కానిస్టేబుళ్లు విధులు నిర్వహించినట్లు వారు తెలిపారు. వాహనదారులు నిబంధనలను పాటించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వారి వెంట ఎస్సై శ్రీనివాస్ సిబ్బంది ఉన్నారు.

## బిజెపి జిల్లా అధ్యక్షుడిగా డి.నారాయణ రెండవసారి ఎంపిక

**వనపర్తి క్రైమ్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** బిజెపి వనపర్తి జిల్లా పార్టీ అధ్యక్షునిగా 2024 జనవరిలో పదవి బాధ్యతలు స్వీకరించి రాష్ట్ర పార్టీ నిర్దేశించిన లక్ష్యం మేరకు రాష్ట్రంలోని 10 నియోజకవర్గాలలో వనపర్తి అసెంబ్లీని ఒకటిగా నిలిపి బూత్ కమిటీ మండల జిల్లా కౌన్సిల్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులను బూత్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి నాయకుల సమన్వయంతో ఏకాభిప్రాయంతో ఎంపిక చేసిన సందర్భంగా రాష్ట్ర పార్టీ డి.నారాయణ పార్టీ పట్ల నిబద్ధతను గుర్తించి రెండవ పర్యాయం జిల్లా అధ్యక్షునిగా కొనసాగించడానికి అవకాశం కల్పించింది. ఈ మేరకు డి.నారాయణ భారతీయ జనతా పట్టణ కార్యదర్శి, పట్టణ ఉపాధ్యక్షులు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్లమ్ కన్వీనర్ వనపర్తి పట్టణ అధ్యక్షులు, జిల్లాల పునర్విభజన అనంతరం వనపర్తి జిల్లాకు రెండుసార్లు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఒక సంవత్సరం జిల్లా అధ్యక్షుడిగా పని చేయడం జరిగింది. ఈ సందర్భంగా రెండవ పర్యాయం జిల్లా అధ్యక్షులుఎన్నికైన డి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ నాపై నమ్మకంఉంచిన గురుతర బాధ్యతకు న్యాయం చేస్తానని వనపర్తి జిల్లాలో కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీని నిలుపుతానని ధీమా వ్యక్తం చేశారు.

## నులిపురుగుల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

● నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త :** నులి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నారాయణపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలోజాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో ఒకటి నుండి 19 సంవత్సరాలు వారికి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా జిల్లాలోని వివిధ శాఖల అధికారులందరూ చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డా. సౌభాగ్యలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలోని 1,57,650 మంది పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఒకటి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్రమే రెండు చెంచాల మధ్యపొడి చేసి శుభ్రమైన నీతితో కలిపి త్రాగించాలని చెప్పారు.రెండు నుండిమూడు సంవత్సరాల పిల్లలకు మాత్రలు రెండు చెంచాల మధ్య తాగించాలని తెలిపారు. మూడు నుండి 19 సంవత్సరాల వారికి మాత్రను చప్పరించి నమిలి మింగాలని తెలిపారు. ఈ మాత్రల వల్ల ఎలాంటి దుష్ప్రభావం జరగదని పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత శుభ్రంగా చేతులు కడుక్కోవాలని గోళ్లను తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.శైలజ, డా.జై చంద్రమోహన్,డా. రాఘవేందర్, మల్లికార్జున్, ఐఎంఏ ప్రెసిడెంట్ గోవిందరాజు, అంజయ్య,జయ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు ఎప్పటికప్పుడు నివేదిక పంపించాలి : జిల్లా కలెక్టర్

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు ఎప్పటికప్పుడు నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాల హాస్టల్ భవనం వైద్య కళాశాల టీచింగ్ హాస్పిటల్ ప్రొక్యూర్మెంట్ ఎక్విప్మెంట్ ఫర్నిచర్ తదితర పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రాంకిషన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



కొత్తకోటలో ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**కొత్తకోట ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** కొత్తకోట పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హాజరై శంకుస్థాపన చేశారు. ముందుగా శ్రీ కృష్ణ దేవాలయం దగ్గర సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. అదే విధంగా వాల్మీకి దేవాలయం దగ్గర వాల్మీకి కమ్యూనిటీ భవనంకు భూమి పూజ చేశారు. కొత్తకోట ప్రభుత్వ బాలుర పాఠశాలలో నూతన భవనాన్ని ప్రారంభించారు. అదేవిధంగా అంబ భవాని దేవాలయం సమీపంలో ఉన్న రజక నూతన కమ్యూనిటీ భవనంకు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి భూమి పూజా చేశారు. అదేవిధంగా శంకర సముద్రం మురికి కాలువ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెద్ద మజీద్ దగ్గర నూతన మైనారిటీ కమ్యూనిటీ భవనం కొరకు భూమి పూజ, పాత గోదాం దగ్గర నూతన ఖాద్రీయ మజీద్ కొరకు భూమి పూజ చేశారు. పాత గోదాం దగ్గర సీసీ రోడ్డు భూమి పూజ చేశారు.అనంతరం వడ్డే వాట టర్నింగ్ లో సిసి రోడ్డు భూమి పూజ, నాయి బ్రాహ్మణ నూతన కమ్యూనిటీ హాల్ భూమిపూజ చేశారు.సగర (ఉప్పర) నూతన కమ్యూనిటీ హాల్ భూమి పూజ, పాకనాటి యాదవ సంఘం నూతన కమ్యూనిటీ హాల్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మడవాకుల గ్రామంలోశ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగే పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, సీడీసీ చైర్మన్ గొల్లబాబు,ఎంఈఓ కృష్ణయ్య, మండల అధ్యక్షులు బిచుపల్లి, జిల్లా కార్యదర్శులు బోయోజ్, కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, బాబు, మిషేక్, సుభాష్, శేఖర్ రెడ్డి, పెంటన్న యాదవ్,బాలరాజు యాదవ్,సాయిలు యాదవ్ పాల్గొన్నారు.

## శతాబ్దాల ఆలయానికి పూర్వ వైభవం

ఘనంగా లక్ష్మి చెన్నకేశవ స్వామి ప్రతిష్ట మహోత్సవం



నూతనంగా రూపుదిద్దుకున్న శతాబ్దాల నాటి ఆలయం

**బిజినేపల్లి, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** క్రీ.శ.12, 13 శతాబ్దాల్లో నిర్మించిన లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయానికి నంది వడ్డేమాన్ గ్రామస్తులు పూర్వ వైభవం తెచ్చారు. తిరిగి అద్భుత నిర్మాణ కౌశలంతో అబ్బురపడేలా రూపుదిద్దుకుని అలరిస్తున్నాయి. అయితే ప్రభుత్వం కల్పించుకుంటే తప్ప అవి బాగు కావన్న భావనను పక్కన పెట్టి గ్రామ ప్రజలు ఆలయాలకు కొత్తశోభను తెచ్చి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచారు. ప్రఖ్యాత దేవాలయాల్లో చెన్నకేశవ ఆలయం ప్రధానమైనది. ఎన్నో చారిత్రక ఘట్టాలకు ఈ ఆలయం వేదికగా నిలిచింది. అద్భుతమైన నిర్మాణ శైలి,అబ్బురపరచే శిల్ప సంపదతో అలరారుతున్న ఈ ప్రాచీన ఆలయాన్ని ఐదు కోట్లు ఖర్చు చేసి తిరిగి నిర్మించారు. ఈనెల 05 నుండి 10వ తేదీ వరకు ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తిప్పిరెడ్డి నందకిషోర్‌రెడ్డి తెలిపారు. ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరి సంపత్ కుమార రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆగమ సార్వభౌమ శ్రీ మద్వాదుల సముద్రాల రమాకాంతాచర్య స్వామివారి అనుగ్రహంతో నూతన ఆలయం గరుడ ధ్వజస్తంభ ద్వార పాలకుల మహా సంప్రోక్షణ ప్రాణప్రతిష్ట శాంతి కళ్యాణం ఒంటి భక్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆరు రోజులపాటు నిర్వహించే భక్తి కార్యక్రమాల్లో ఉమ్మడి జిల్లా భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.


## మెగా రక్తదాన శిబిరం విజయవంతం

■ 1071 యూనిట్ల రక్తదానం చేసిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు

■ జడ్చర్లలో పండుగలా లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు



**జడ్చర్ల, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానం మేరకు ఏర్పాటు చేసిన కార్ బైకు ర్యాలీ ఘనంగా నిర్వహించారు. అనంతరం మెగా రక్తదాన శిబిరంలో 1071యూనిట్ల రక్తదానం చేశారు. ఉరుకొండ, మిడ్జిల్,జడ్చర్ల రూరల్, మండలం, మున్సిపాలిటీ, రాజపూర్ నవాబుపేట్, బాలానగర్, మండలాల పార్టీ ప్రతినిధులు, ముఖ్యనాయలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వచ్చి





స్వచ్ఛందంగా రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వేలాదిగా నాయకులు కార్యకర్తలు తరలివచ్చి తనపై అభిమానం చాటినందుకు ధన్యవాదాలుతెలిపారు. అంతకముందు లక్ష్మారెడ్డి తనయుడు స్వరన్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పెరు పేరున అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో యువ నేత చించోడు అభిమాన్యురెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదయ్య, డిసిఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, సిఎసిఎస్ చైర్మన్ సుదర్శన్‌గౌడ్,మున్సిపల్ చైర్‌పర్సన్ పుష్పలత, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణిల్‌చందర్, పార్టీ టౌన్ అధ్యక్షుడు మురళి, టిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, నాయకులు శ్రీశైలం యాదవ్, ఇంతియాజ్‌ఖాన్, శంకర్ నాయక్,శ్రీకాంత్, బాలు, అమీర్, గిరియాదవ్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సోషల్ అడిట్‌పై సమీక్ష

**వెల్దండ, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాలలో చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అడిట్ అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి మాట్లాడుతూ 2023-24 సంవత్సరంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన వివిధ పనులకు గాను అడిట్‌కు పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది సహకరించాలని, సమన్వయం లోపం లేకుండా చూసుకోవాలన్నారు.నేటి నుండి గ్రామాలలో చేసిన పనులపై అడిట్ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీఓ ఈశ్వర్, ఎంపీఓ లక్ష్మణ్, ఈసీ దేవేందర్‌తో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు ఉన్నారు.



## మధుమేహ వ్యాధికి వయసుతో సంబంధం లేదు

■ మండల వైద్యాధికారి చంద్రశేఖర్

**పాన్‌గల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మధుమేహ వ్యాధికి చిన్న పెద్ద లాంటి వయసుతో సంబంధాలు ఉండవని, నియమ నిబంధనలు లేని ఆహారం తీసుకుంటే ఇది ప్రతి ఒక్కరికి సోకే అవకాశం ఉందని మండల వైద్యాధికారి చంద్రశేఖర్ అన్నారు. గ్రామాల్లో 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ మధుమేహ పరీక్షలు నిర్వహించుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ సురభి డిఎం అండ్ హెచ్ ఓ శ్రీనివాసులు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్య సిబ్బంది మధుమేహ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు కేతేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న మధుమేహ పరీక్షలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల నుండి పెద్దల వరకు మధుమేహ వ్యాధి (షుగర్) సోకే అవకాశం ఉందని అందుకు ప్రతి ఒక్కరు పరీక్షలు నిర్వహించుకుని వ్యాధి నిర్ధారణ జరిగిన రోగులు ఉచితంగా మందులు వాడి ఆరోగ్యాలను సంరక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, వైద్యాధికారి తారా శశాంక్ ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య ,హెల్త్ అసిస్టెంట్ రామ్ చంద్రయ్య ,ఏఎన్ఎంలు నర్సమ్మ ,నాగేశ్వరి ,శ్రీలక్ష్మి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లండి : ఎంపీడీవో

**నవాబుపేట, ప్రభాతవార్త 3 ఫిబ్రవరి :** గ్రామాలలో తాగునీటి సమస్యలను గ్రామాలలో నిర్వహించే తాగునీటి సమస్యపై గ్రామపంచాయతీకి వచ్చే అధికారుల దృష్టికి తీసుకెళ్లి నాలా మరమ్మతులు గాని పైపులైన్ల మరమ్మతులు గాని తాగు నీటి సమస్యలు ఏమైనా ఉంటే ఆయా గ్రామాలకు వేసవి కాలం సమీపిస్తుండడంతో ముమ్మందు తలెత్తే మస్యలపై తాగు నీటి సమస్యలపై ఈ నెల 10 తారీకు వరకు నిర్వహించే పర్యవేక్షణలో భాగంగా గ్రామస్తులు వారి దృష్టికి తీసుకెళ్లి గ్రామస్తుల సమక్షంలోనే నీటి సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాలు చేపడతారని నిన్న సోమవారం రుద్రారం లో తాగినీటిసమస్యపైపర్యవేక్షణ నిర్వహించిన సందర్భంగాఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీ ఓ, ఏ ఈ,మండలాధికారులు పాల్గొన్నారు.

## తెలుగు యూనివర్శిటీ విసికి సన్మానం



వీసిని సన్మానిస్తున్న సాహితీ కళా వేదిక ప్రతినిధులు

**వనపర్తి క్రైమ్ ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి (వీసీ) ఆచార్య వెలుదండ నిత్యానందరావును వనపర్తి జిల్లా సాహితీ కళా వేదిక ప్రతినిధులు సోమవారం హైదారాబాద్ లో ఆయన ఛాంబర్‌లో ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా కళావేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నిత్యానందరావు ఇటీవల తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే తెలుగు సాహిత్యంలో విశిష్టమైన సేవలందించారని ఆయన పర్యేక్షణలో ఎంతోమంది పరిశోధకులు రిసెర్చ్ చేసి ఉత్తమ పరిశోధనా గ్రంథాలను వెలువరించారని కొనియాడారు. తన పదవీ కాలంలో యూనివర్సిటీ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తారని పేర్కొన్నారు.ఈ నాటి కార్యక్రమంలో సాహితీ కళా వేదిక ప్రతినిధులు యస్.చంద్ర శేఖర్,బివిఆర్ చారి, బైరోజు చంద్ర శేఖర్, డా.బి.శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలోని గీతంస్కూల్లో వసంత పంచమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సరస్వతి దేవి అమ్మవారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ పల్లవితో బాటు మాధవి, దత్తుమాట్లాడుతూ బాల్యంనుంచి చిన్నారులకు చదువుతోపాటు సంస్కారాన్ని అందించాలన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కరాటే టోర్నమెంట్‌లో గెలుపొందిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, సిల్వర్ అందజేత

**వీపనగండ్ల ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** వనపర్తిలో జరిగిన కరాటే టోర్నమెంట్ గోవర్ధన గిరి ప్రాథమిక ఉన్నంత పాఠశాలకు చెందిన బిందు శ్రీ, కల్పన, రూపశ్రీ, అఖిల, రజిత, వసుంధర, సంపత్, దేవేందర్, కార్తీక్, కుమారస్వామి ,కరాటేలో గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ సాధించారని సోమవారం విజేత బుడోకాన్ కరాటే సీనియర్ మాస్టర్ జి. కుమారస్వామి నాయుడు తెలిపారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన చంద్రశేఖర్ మెమోరియల్ తెలంగాణ 4వ ఇంటర్ స్టేట్ కరాటే కుంఫు ఛాంపియన్ షిప్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజవర్ధన్ రెడ్డి, కవి, గాయకుడు నారాయణ మెడల్ అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్స్ నాభి, పరమేష్, రాము, బాబు, అంజి, స్కూల్స్ టీచర్స్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయండి

**వనపర్తి క్రైమ్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్ష డబ్బులు వేలగొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శనకు తరలిరావాలని ఎంఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓ భవనంలో వనపర్తి జిల్లా మాదిగ ఉద్యోగుల సమైక్య ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బోరెల్లి వెంకటయ్య అధ్యక్షతన ఈ జరిగిన సమావేశంలో గద్వాల కృష్ణ, సువార్తమ్మ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి ప్రతి మాదిగ ఉద్యోగి సంకన డప్పు వేసుకొని ఈ నెల 7న హైదరాబాదులో ఎస్సీ వర్గీకరణ సాధనకై లక్ష డబ్బులు వేల గొంతులు మాదిగల భారీ సంస్కృతిక ప్రదర్శన నిర్వహించబడుతుందని ఈ ర్యాలీని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని కోరారు. ఇప్పుడు మన ఆకాంక్ష వేల గొంతుల నుండి వచ్చే మన పాటల ద్వారా అలాగే మన లక్షల డబ్బుల మాదిగల మండే గుండె చప్పుళ్లను హైదరాబాదే కాదు ప్రపంచానికి వినబడేలా చేద్దామన్నారు.అందుకు సిద్ధమై అందరూ రావాలని 30 ఏళ్లుగా జరుగుతున్న మన పోరాటంలో అంతిమ విజయం అందించడానికి, మన గొంతులు వేలాదిగా మన డబ్బులు లక్షలాదిగా స్వచ్ఛందంగా హైదరాబాదుకు ప్రతి ఒక్కరూ తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి శివిన్ కుమార్, జిల్లా సమన్వయకర్త గంధం గట్టయ్య,తగవుల వెంకటస్వామి,రాష్ట్ర నాయకులు బచ్చలకూర పరమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు గంధం భగవంతు, జోళ్ళ గంగన్న, చంద్రశేఖర్, బలరాం, జి.రాంబాబు, తాడుపర్తి సురేష్ కుమార్, దర్శన్ కుమార్, మధుకుమార్, అర్జున్ తదితర ఎం ఈ ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## జోగులాంబ జోన్‌కు 24 పతకాలు

- రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో ప్రతిభ చాటిన పోలీస్ క్రీడాకారులు
- అభినందించిన డీఐజీ ఎల్ఎస్ చౌహాన్, ఎస్పీ జానకీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 3, ప్రభాతవార్త:** 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ -2025 లో పతకాలు సాధించిన జోగులాంబ జోన్ పోలీసు సిబ్బందిని డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ అభినందించారు. కరీంనగర్‌లో జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో జోగులాంబ జోన్‌కు చెందిన క్రీడాకారులు 8స్వర్ణం, 4రజత, 12కాంస్యం పతకాలు సాధించారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని, మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కవాతు మైదానంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ, క్రీడాకారుల విజయాలు పోలీస్ శాఖలో స్ఫూర్తిని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. క్రీడలు శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని, క్రీడా స్ఫూర్తి పోలీస్ అధికారుల మధ్య ఐక్యతను పెంపొందించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. అదనంగా, క్రీడాకారులు తమ కృషి మరియు పట్టుదలతో సాధించిన విజయాలు పోలీస్ శాఖకు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు శుభాకాంక్షలు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమములో ఆదనపు ఎస్పీ రాములు, అదనపు ఎస్పీలు సురేష్ కుమార్, రియాజ్, డిఎస్పీ శ్రీనివాసులు, కృష్ణయ్య, నాగేష్, రవి మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పథకాలు పొంది పోలీస్ క్రీడాకారులతో డీఐజీ ఎల్ఎస్ చౌహాన్, ఎస్పీ జానకీ

## పూలే, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

◆ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి


క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెవిపిఎస్ నూతన క్యాలెండర్ నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలను మార్గదర్శకంగా తీసుకొని కొనసాగించాలన్నారు. మహనీయుల చిత్రపటాలు వారి విలువైన నినాదాలతో నేటితరం స్పూర్తి పొందే విదంగా క్యాలెండర్ ముద్రించడం అభినందనీయమన్నారు. ఈసందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశురాములు మాట్లాడుతూ కేవీపీఎస్ అట్టడుగు వర్గాల ఐక్యత కోసం కృషి చేస్తుందన్నారు. సామాజిక న్యాయాన్ని సమాజానికి పంచడం మనుస్మృతి ఆధిపత్య బావజాలంపై ప్రతిఘటన ఉద్యమాలు జరగాలన్నారు ఈ కార్య క్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వల్లభరెడ్డి, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, నాయకులు కోటయ్య, కొమ్ము మధు, వార్ల శీను, జిల్లా సీనియర్ నాయకులు అనుమగల సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ గుండె మల్లేష్, బతిని రాజు, ఏం పోతుల వెంకటస్వామి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## బైపాస్ రోడ్డు నిర్మాణానికి గ్రామస్తులు సహకరించాలి

**కల్వకుర్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** జడ్చర్ల – కోదాడ హైవే నిర్మాణంలో భాగంగా చారకొండ మండల కేంద్రంలో మలుపు వద్ద గల బైపాస్ రోడ్డు నిర్మాణానికి గ్రామస్తులు సహకరించాలని తహసీల్దార్ సునిత కోరారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తహసీల్దార్ సునిత మాట్లాడారు. గతంలో నేషనల్ హైవే 167 విస్తరణలో భాగంగా మొత్తం 30 ఇండ్లు తొలగించాల్సి ఉందని, అందులో ఒకటి మర్రిపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రవారి గోడ కూడా ఉందన్నారు. 6 మంది బాధితులు నష్టపరిహారాన్ని తీసుకోలేదన్నారు. బాధితులంతా బైపాస్ రోడ్డు నిర్మాణానికి సానుకూలంగా ఉన్నారని, అవాంఛనీయ సంఘటనలు జరిగితే జిల్లా స్థాయి ఉన్నత అధికారులు సంఘటన స్థలానికి చేరుకుంటారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా ఇండ్లు, ప్లాట్లు, వ్యవసాయ భూములను తొలగించి రోడ్డు నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా వైద్య, రెవిన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖలు పాల్గొంటారని, అవసరమైతే రక్షణ బలగాల సహాయాన్ని తీసుకుంటామని పేర్కొన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం చేపడుతున్న కార్యక్రమానికి సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆమె పేర్కొన్నారు.

## తల్లిదండ్రుల ఆకాంక్ష నెరవేరేలా చదువుకోవాలి

◆ సిబిఎం ట్రస్టు చైర్ పర్సన్ డా.అనురాధ ◆ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన ఏర్పాటు


కళాశాలలో మధ్యాహ్న భోజన సదుపాయాన్ని పరిశీలిస్తున్న డా.అనురాధ

**అచ్చంపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చేలా చదువుకొని, ఉన్నతంగా రాణించాలని సీబీఎం ట్రస్టు చైర్ పర్సన్ డా.అనురాధ సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలిక జూనియర్ కళాశాల, ప్రభుత్వ కోఎడ్ జూనియర్ కళాశాలలో సీబీఎం ట్రస్టు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. సోమవారం ట్రస్టు చైర్ పర్సన్ ఆయా కళాశాలలను సందర్శించి భోజన వసతిని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు కృషి చేస్తున్నామని, కళాశాలలో చదివే ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్ పర్సన్ రజిత, మున్సిపల్ కౌన్సిలర్ గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**బిజినేపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలతో మానసిక ఉల్లాసం, లభిస్తాయని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ పుష్పావతి అన్నారు. స్వామి వివేకానంద సేవా బృందం, మై భారత్ జిల్లా యువజన క్రీడా సర్వీసులు శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిక్రీడా పోటీలు పాలెం వ్యవసాయ కళాశాలలో నిర్వహించారు. విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, పరుగుపందెం పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యువతలో దాగివున్నా ప్రతిభను వెలికితీసి జాతీయ స్థాయిలో వారిప్రతిభను గుర్తించడానికి క్రీడా పోటీలు నిర్వహిస్తుంది అని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రాలు, మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో సేవా బృందం సభ్యులు లక్ష్మి నర్సింహా, అజయ్, కళాశాల అసిస్టెంట్ ప్రొ॥ ఈటల సత్యనారాయణ, పీడి బాలరాజ్ యాదవ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆస్పత్రి ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా జిల్లా ఆసుపత్రి ఆవరణలో జిల్లా న్యాయ సేవ సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రథమ శ్రేణి న్యాయమూర్తులు ఉమర్, కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్‌తో పాటు పలువురు మాట్లాడుతూ క్యాన్సర్ అనేది పది రకాలుగా వస్తే ఒకటి మాత్రమే వంశపారంపర్యంగా వస్తుందని మిగతా 9 కూడా ఇతరనేతర మన అలవాట్లు జీవనశైలి ద్వారా వస్తుందన్నారు. వీటిని మన ఇంటిలో లభించే నిత్య జీవితంలో వాడుకునే చిన్న చిన్న వస్తువుల ద్వారానే పరిష్కరించుకోవాలని, పరిష్కరించుకోవచ్చని, వచ్చిన తర్వాత బాధపడే కన్నా రాకుండా ఉండడానికి ప్రయత్నిస్తే మంచిదన్నారు. భయం పోతే, రోగాలు వాటి అంతటికి అవే పోతాయని, ముందు వచ్చింది అనే భయము రోగులు పోగొట్టుకోవాలని ధైర్యంగా దాన్ని ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంచుకోవాలని అప్పుడే శరీరంలో రోగ నిరోధకశక్తి అనేది నిలబడుతుందని వివరించారు. లక్ష్మీపతిగౌడ్, ఆదిత్యగౌడ్ ఆసుపత్రి సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన గట్టుతిమ్మప్ప మహోత్సవాలు


స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడానికి వెళ్తున్న ఎమ్మెల్యే

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** మక్తల్ మండలంలోని మద్వార్ గ్రామ శివారులో గుట్టలపై వెలసిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి (గట్టు తిమ్మ) బ్రహ్మోత్స వాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల తొలి రోజు గ్రామం నుంచి గట్టు తిమ్మప్ప దేవాలయం వరకు భక్తులు భారీ సంఖ్యలో ఊరేగింపుతో పల్లకీ సేవ నిర్వహించారు. దాండియా కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు ఆడుతూ ఆలయం దగ్గరకు చేరుకొని కొండపైన ఉన్న అనంతరం గట్టు తిమ్మప్ప స్వామి వారికి కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలు ఎమ్మెల్యే డా .వాకిటి శ్రీహరి సమర్పించారు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తుల గోవింద నామ స్మరణలతో గట్టు తిమ్మప్ప కొండలు మారుమోగాయి. ఈనెల 4న రథోత్సవం కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, ఆలయ ధర్మకర్త వైష్ణవం సురేందర్, ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరరావు, సంతోష రెడ్డి మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి ఇందిరా రాములు, డా. శ్రీనివాసరెడ్డి, గంజి గోవిందప్ప వడ్ల సత్యనారాయణ, డా. ఆశప్ప, బొంబాయి శంకరప్ప, వడ్ల బాలరాజు, మల్లేపల్లి సత్య, పవడ్ల బాలరాజు, మల్లేపల్లి సత్యప్ప, కమ్మరి బ్రహ్మయ్య, బుడబోయికిష్టప్ప, బాట విశ్వనాథ్, ప్యాట సౌరప్పకురువ వెంకటరమణ, ఎర్రం కోళ్ల లక్ష్మయ్య, ఎర్ర తాయప్ప, కర్నెచిన్నయ్య, హరికేరిసౌరప్ప, గణపురం వెంకటప్ప, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఫీల్డ్‌అసిస్టెంట్ కర్ని శ్రీనివాసులు, బుడబోయిబాలు, వి. నర్సింలు, గుడిసె రాజు భక్తులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయంలో మార్మోగిన హరి నామస్మరణ


కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

**బిజినపల్లి, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీ ఆనందగిరి లక్ష్మి గోదా సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవం గోవింద నామ స్మరణతో మారుమోగింది. శ్రీ ఆనందగిరి లక్ష్మిగోదా సమేత వెంకటేశ్వరస్వామి దివ్య కళ్యాణం కనులారా చూసేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. గోవింద నామస్మరణతో ఆనందగిరి కొండ మారుమోగింది. స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి వేద పండితులు వేణుగోపాల్, విష్ణుమూర్తి మంత్రోఛ్చారణ మధ్య స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో విశ్వక్సేన ఆరాధన, పుణ్యా వచనం, రక్షాబంధనం, యజ్ఞోపవీతధారణ, మధుపర్కం, కన్యాదానం, మాంగల్యధారణం, మాలమార్పిడి, తలంబ్రాలువారనం మాయురం, ఆశీర్వాదం, తీర్థప్రసాదాలగోష్టి, వేద మంత్రోచ్చరణాల మధ్య, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాలమధ్య ప్రత్యేకంగా నిర్వహించారు. మహా హారతితో కళ్యాణ మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీవారి కళ్యాణంలో భక్తులు పారవశ్యంతో తరించారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీరాములు, ఎంపీఓ నరసింహులు, భగీరథ ఏఈ మద్దిలేటి, పంచాయతీ సెక్రెటరీ మహేష్ నాయక్ సిబ్బంది జస్వంత్, శ్రీశైలం, గ్రామస్తులు తుమ్మల అల్లోజీ, జియాజి శ్రీకాంత్, శర్మ, సుల్తాన్ ఎద్దుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

◆ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

◆ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవంరి 3 ప్రభాతవార్త:** ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులను నాణ్యతగా కొనసాగించి వేగవంతం చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులు, తహసిల్దార్, ఇంజనీర్లతో కలిసి అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను కొనసాగించాలని, పనులనాణ్యతను కాపాడాలని అధికారులనుఆదేశించారు. కొండారెడ్డిపల్లి గ్రామాన్ని ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడానికి అధికారులు చర్యలు చేపట్టాలని, రోడ్లు, నీటిపారుదల, విద్యుత్, ఆరోగ్యం, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సోలార్ విద్యుదీకరణ, మిషన్ భగీరథ పనులు వంటి విభాగాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో వాహన రాకపోకలు సులభతరం చేయడానికి, ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందించేందుకు 21 కోట్ల రూపాయలతో నాలుగు వరుసల రహదారి నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. రహదారుల వెంట సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, 18 కోట్ల రూపాయలతో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థను, సీసీ రోడ్ల పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో 420 కుటుంబాలకు సోలార్ విద్యుత్ పానెల్ ఏర్పాట్లు పూర్తయ్యాయని, సోలార్ విద్యుత్ అవసరం మేరకు ఉపయోగించుకుని మిగులు విద్యుత్తును అమ్ముకోవడం ద్వారా గ్రామస్తులకు అదనపు ఆదాయం చేకూరనున్నట్లు వివరించారు. నూతనంగా నిర్మించిన పాలశీతలీకరణ కేంద్రంలోనికి సంబంధిత సామాగ్రిని త్వరితగతిన తరలించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జివి రమేష్, పంచాయతీరాజ్ మిషన్ భగీరథ ఆర్ అండ్ బి ఎలక్ట్రిసిటీ సోలార్ విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలను పకడ్బందీగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవంరి 3 ప్రభాతవార్త:** జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలను పకడ్బందిగా అమలు చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. ఆహార భద్రత స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా, జిల్లా స్థాయిఅడ్వైజరీ కమిటీ ఆధ్వర్యంలోసమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం అదనపుకలెక్టర్ అమరేందర్, ఆహారభద్రత అధికారి, డిఎంహెచ్ఓ, డిఇఓడి డబ్ల్యుడి ఎస్‌పి, సంబంధిత శాఖ, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆహార భద్రత, అవగాహనకు సంబంధించిన నియమనిబంధనలను, ఆహార భద్రత చట్టాలు సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆహార ఉత్పత్తులపై పరీక్షలు నిర్వహించడం, అలాగే వ్యాపారాల్లో నాణ్యత నియమాలను అమలు చేయడం, ఆహార వ్యాపారాలు చేసే వ్యక్తులు ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలకు లోబడి ఆహార భద్రత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఆహార తయారీ మరియు విక్రయ కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, ఈ తనిఖీలులో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత మరియు భద్రతను పరీక్షించాలని ఆహార వ్యాపారాలు చేసే వ్యక్తులు తప్పనిసరిగా లైసెన్సులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఆహార భద్రత ప్రమాణాలకు అనుగుణంగా లేని వ్యాపారాలకు లైసెన్సులు రద్దు చేయాలని సూచించారు. అధికారులు ఆహార భద్రత గురించి ప్రజలకు, ఆహార వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపినారు. కేజీబీవీలు, ప్రాథమిక, ఉన్నత, గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అందించే ఆహారం పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన ఆహార పదార్థాలతో తయారుచేసి విద్యార్థులకు అందించాలని తప్పనిసరిగా ఉపాధ్యాయులు భోజనం చేసి ఆహారనాణ్యతను పరీక్షించాలని, విద్యార్థుల యొక్క ఆరోగ్య విషయంపై నిరంతరం పాఠశాలలపై పర్యవేక్షణ నిర్వహించాలని డిఈఓకు వివరించారు. అంగన్వాడీలలో అందించే పౌష్టికాహారం గర్భిణులకు అందించే పాలు గుడ్లు తదితర ఆహార పదార్థాలు ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలకు లోబడి ఉండాలని, ఆహార వస్తువుల నాణ్యతనుకాల పరిమితిని పరిశీలన చేసివిద్యార్థులకు, గర్భిణీలకు అందించాలని డిడబ్ల్యుఓ అధికారికి సూచించారు. జిల్లాలో ఆహారవ్యాపారం చేస్తే ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ ఆహార భద్రత ప్రమాణాలను పాటిస్తున్నారో లేదు పర్యవేక్షణ చేయాలనికల్తీఆహారం ఎడలతగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆహార పదార్థాల నాణ్యతను పరీక్షించడానికి సరైనఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లను ఏర్పా టుచేయాలని ఫుడ్‌సేఫ్టీ అధికారిమరియు డీఎంహెచ్వో సమన్వ యంతో, తనిఖీలు నిర్వహించాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో మున్సిపల్ కార్పొరేషన్లలో విక్రయించే ఆహార పదార్థాలు సరైన ఆహార భద్రత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## లక్ష డప్పులు, వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

◆ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ


కల్వకుర్తిలో లక్ష డప్పులు వెయ్యి గొంతుకల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగపిలుపుమేరకు నిర్వహిస్తున్న చలోహైదరాబాద్ లక్ష డప్పులు, వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మార్పీఎస్ మాదిగ ఉద్యోగుల ఆధ్వర్యంలో డప్పులతో ర్యాలీ నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం నుంచి పాలమూరు చౌరస్తా వరకు డప్పులతో మాదిగలు కదం తొక్కారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు వెయ్యి గొంతుకల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, బిజెపి నాయకులు బాబి, నేరెళ్ల శేఖర్ రెడ్డి, బీసీ సబ్ ప్లాన్ తాలూకా అధ్యక్షులు రాజేందర్, గోపాల్‌లు మద్దతు పలికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మబ్బు సాయన్న మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న తమ ఆకాంక్షను చాటుదామని తెలిపారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్షడప్పులు, వెయ్యిగొంతుల కార్యక్రమంతో కుట్రలని ఛేదిస్తామని హెచ్చరించారు. ఉద్యమిస్తున్న మందకృష్ణకు మనమంతాఅండగా నిలబడాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ ప్రజాస్వామిక ఆకాంక్ష కార్యరూపంలోకి వచ్చేంతవరకు మిశ్రమించవద్దన్నారు. లక్ష డబ్బులు వెయ్యిగొంతులు కార్యక్ర మానికి ప్రతి గ్రామంలో ఉండే మాదిగ కుటుంబం నుండి ఇంటికి ఒకరు చొప్పునడప్పులతో రావాలని మందకృష్ణ పిలుపుమేరకుఆత్మ గౌరవాన్ని కాపాడుకుందాంఅని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులువీరస్వామి మాదిగ, ముప్పడి కృష్ణ, రామరాజు, చిన్న, శేఖర్, దొక్కా లింగం, దున్న సురేష్, కిషోర్, దున్న భాస్కర్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండలో:** మండల కేంద్రంలోని హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై గల అంబేద్కర్ విగ్రహం ముందు సోమవారం ఈనెల 7వ తేదీన హైదరాబాదులో నిర్వహించేలక్షడప్పులు వెయ్యి గొంతుకల గోడపత్రికను మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వ ర్యంలో విడుదల చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుద్దటిజనార్దన్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కుర్మిద్ద యాదగిరి, రమేష్, వెంకటయ్య, కొమ్ము అంజయ్య, జంగయ్య, శ్రీనివాస్, బద్రి గేల్వయ్య, రవి, శేఖర్, కిరణ్ తో పాటు తదితరులు ఉన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

■ నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్


ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 05ఫిర్యాదులను స్వీకరించి వాటినిచట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ, ఎస్సైలకు సూచించారు. 02 ఫిర్యాదులు ఫ్యామిలీ గొడవలకు సంబంధించినవి కాగా, 03 భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు రావడం జరిగింది. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోను కారాదు అని ఫిర్యాదుదారులకు ఎస్పీసూచించారు. బాధితులు తీసుకొచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటినివెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారు లకు సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలోభాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగావిధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయంఅందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100లేదా1930కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన కానిస్టేబుల్స్ పిసి. 2835పి. శ్రీనివాసులు, పిసి 2804, పి. సురేం దర్‌గౌడ్‌లు సోమవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను ఎస్పీ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ వారికిహెడ్ కానిస్టేబుల్ పట్టీలను తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందన్నారు. విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మరింత ఉత్సాహంగా పనిచేస్తూ ప్రజలకు మంచి సేవలు అందించాలని తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

**పాన్‌గల్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బండపల్లి గ్రామానికి చెందిన వెంకటపతి అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మాత్యులు మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం గ్రామానికి చేరుకుని మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు ఉన్నారు.

## ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి

సేవా లాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్


మాట్లాడుతున్న సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్

**బాలానగర్ ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** బాలానగర్ మండలంలోని పెద్దాయపల్లి శివారులో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు శ్రీను నాయక్ స్వగృహంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై గత సంవత్సరం కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు హత్య చేయడానికి ప్రయత్నించారని అదృష్టవశాత్తు తప్పించుకున్నానని తెలిపారు. గత కొన్ని రోజులుగా మళ్లీ హత్య చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. గిరిజన జాతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అలాంటి వ్యక్తిపై హత్య చేయడానికి ప్రయత్నించడం హేయమైన చర్య అన్నారు. శ్రీను నాయక్‌కు బిజెపి రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు, ఎస్టి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 30 పోలీస్ యాక్ట్ అమలు : ఎస్ఐ

**నవాబుపేట, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత పెంపొందించేందుకు ఈనెల1 ఫిబ్రవరి 2025 నుండి 01 మార్చ్ 2025 వరకు, 30 పోలీస్ యాక్ట్ 1861 అమలులో ఉంటుందని నవాబుపేట్ ఎస్సై విక్రమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్అక్ట్ 1861 అమలులో ఉన్నందున పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా మండలంలోని గ్రామాల ప్రజలు ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదన్నారు. నిషేధిత ఆయుధములు అయినకత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు , తుపాకులు ప్రేలుడు పదార్థములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్‌లను, జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం, రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్‌లు, డీజేలు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ యాక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని ఎస్సై విక్రం మండల ప్రజలకు తెలియజేశారు.

## ఘనంగా వసంత పంచమి ఉత్సవాలు

**తెలకపల్లి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వసంత పంచమి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకలలో భాగంగా మండల కేంద్రంలోని సిద్దార్థ మోడల్ పాఠశాలల్లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. వసంత పంచమి విశిష్టత గురించి తెలుగు పండితులు సి. రేణుక, ప్రిన్సిపాల్ శివ ప్రసాద్ విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులందరూ అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

**మాగనూరు, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త :** మాగనూరు మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు వ్యక్తి వాగులో పడి మృతి చెందడం జరిగింది. మాగనూరు గ్రామానికి చెందిన నామలి రాములు భార్య వసంత ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన భర్తతో గొడవపడి దాదాపు 5సంవత్సరాల నుండి మద్యం సేవించి తరచుగా ఇంట్లో గొడవపడే వాడని నెల రోజుల క్రితం గొడవ జరగగా తను వాళ్ళఅమ్మ ఇంటికి వెళ్లడం జరిగిందని అనుకోకుండా మాగనూరు వాగులోకి వెళ్లి ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగిందని నమ్మదగినవ్యక్తులుఇచ్చిన సమాచారంతెలుసుకొని అక్కడికి చేరుకొన్నట్లు పోలీసుల సమాచారం. మృతుడి భార్య వసంత ఫిర్యాదుమేరకు కేసునమోదుచేసిదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎద్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**కల్వకుర్తి, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటీలోని కొట్రా తండాలో నివాసం ఉంటున్న కేతావత్ అంజ్యానాయక్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, మృతుని దహన సంస్కారాలకు తక్షణ సహాయంగా ఎద్మ కిష్టారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఎద్మ సత్యం రూ.5 వేల ఆర్థిక సహాయంఅందించారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ రామునాయక్, నాయకులు నిశాంత్, హన్మంత్, పాండు, రాజేందర్, సోమ్లా, సక్రు, తండా వాసులు తదితరులు ఉన్నారు.

## అనుమానాస్పదంగా మహిళా మృతి

**బిజినేపల్లి, ఫిబ్రవరి3 ప్రభాతవార్త:** తాగుడుకు బానిసగా మారిన కొడుకును మద్యం మాని బుద్ధిగా పని చేసుకోమని తల్లి మందలించడంతో తాగిన మైకంలో తల్లి యాదమ్మ (55)ను హతమార్చిన ఘటన చోటు చేసుకుంది. సోమవారం ఎస్ఐ కె. శ్రీనివాస్ తెలిపిన వివరాల మేరకు మండలంలోని మహదేవునిపేట గ్రామానికి చెందిన మృతురాలు యాదమ్మకు భర్త ఉత్తయ్య, ఇద్దరు కుమారులు కర్ణాకర్, పరమేష్ ఉన్నారు. చిన్న కొడుకు పరమేష్ హైదరాబాద్లో కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పెద్ద కొడుకు కర్ణాకర్ తాగుడుకు బానిసగా మారి గ్రామంలోనే తల్లిదండ్రుల వద్ద ఉంటున్నాడు. రోజు తాగి వచ్చి తల్లితో గొడవపడుతుండేవాడు. తాగుడు మానేసి పని చేసుకోవాలని నిత్యం తల్లి చెప్పడం రుచించని కర్ణాకర్ రెండు రోజుల క్రితం తల్లిని చంపి ఇంటి పక్కల ఉన్న చెట్ల పొదల్లో వేసి ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. ఆదివారం రాత్రి చుట్టుపక్కల ఉన్నగ్రామస్తులకు తీవ్ర దుర్వాసన రావడంతో అనుమానం వచ్చి చూడగా శవం కనిపించింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి వెళ్ళి శవ పంచనామచేసి పోస్టుమారంనిమిత్తం నాగర్కర్నూల్ జిల్లా అనుపత్రికిశవాన్ని తరలించినట్లు తెలిపారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సగర మహా గర్జన విజయవంతం చేయండి

**బిజినపల్లి ఫిబ్రవరి 3 ప్రభాతవార్త:** ఈనెల 16న నాగర్‌కర్నూల్ ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో నిర్వహించనున్న సాగర కులస్తుల మహా గర్జనను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు దేశెట్టిరాజేష్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం మహాగర్జన విజయవంతం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీనిర్వహించారు. బీసీడీలో ఉన్నతమను ఏలోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వృత్తి కులాలకు ఇస్తున్న సబ్సిడీని పథకాలను సగర కులస్తులకు కూడా వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నయ్య సాగర్, ఆదినారాయణ, శ్రీనివాసులు శిరీష, రాకేష్, ఆదినారాయణ, సంతోష్ ,సత్య శిలాసాగర్, శ్రీను భాగ్యలక్ష్మి, తిరుపతమ్మ, మాధవి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎరుకల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఎన్నిక

◆ రాష్ట్ర కమిటీ అధ్యక్షులుగా యాతికిరి కార్తీక్

◆ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏలుసరి తిరుమలేష్

**అడ్డాకుల ఫిబ్రవరి3 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి చెందిన ఏలుసరి తిరుమలేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షులుగాయాతికిరి కార్తిక్ ఎన్నికయ్యారు. సోమవారం నాడు హైదరాబాదులో కొత్తపేట రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ ఎరుకల సంక్షేమ సంఘం ముఖ్య నాయకులు పాల్గొని నూతన కమిటీని నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు యాతికిరి కార్తిక్, ప్రధాన కార్యదర్శి తిరుమలేష్ మాట్లాడుతూ రాబోయే రోజులు తెలంగాణ ఎరుకల జాతి ప్రజల హక్కుల కోసం సంక్షేమ అభివృద్ధి కోసం, విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాల కోసం, చైతన్యం కోసం, జాతి ప్రజల ఐక్యత కోసం అందరం కలిసికట్టుగా పనిచేసి రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ఎరుకల సంక్షేమ సంఘం విస్తరణ కోసం పనిచేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఏలుసరి కృష్ణయ్య, తాటి రాములు, బండి రవి, కుమార్, సంఘం నాయకులు పాల్గొన్నారు.